# ప్రసాద్ తోటకూరకు అరుదైన గౌరవం



అమెరికా, డల్లాస్: ప్రముఖ ఇండో అమెరికన్ కమ్యూనిటీ నాయకుడు, తానా కార్యదర్శి ప్రసాద్ తోటకూరను డల్లాస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ బ్యూరో జాతీయ సలహాదారుల బోర్డు డైరక్టర్‌గా ఎంపిక చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాకు చెందిన ప్రసాద్ మూడు సంవత్సరాల కాలముండే ఈ పదవికి ఎంపికైన మొట్టమొదటి భారతీయుడే గాక ఆసియాలోనే ప్రథముడు.

గత 20 సంవత్సర కాలంలో ఇండో అమెరికన్ కమ్యూనిటీ కోసం సేవలందించిన విశిష్ట నాయకుడిగా తోటకూర ప్రసాద్ ప్రసిద్ధిగాంచారు. అంతేకాకుండా భారతీయుల ఆరోగ్య, జాతివివక్ష, ఇమ్మిగ్రేషన్‌లాంటి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడమేకాకుండా, ఇండో అమెరికా సంబంధాలను మెరుగుపరిచేందుకు ఆయన విశేష కృషి సల్పారు. ఇతని సేవలను గుర్తించి అనేక అంతర్జాతీయ సంస్థలు, అమెరికాకు చెందిన సంఘాలు గౌరవ పురస్కారాలతో సత్కరించాయి. జాతీయ సలహాదారుల మండలి డైరక్టర్‌గా ఎంపిక కావడం పట్ల ప్రసాద్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.